# మేధావి భార్య

పి. శేషగిరి రావు



"కాఫీనా? టీనా?"

"ఏమీ వద్దు"

"అలా అంటే ఎలా?"

"..........."

"ఘనం తరువాత ద్రవం తప్పనిసరిగా వుండాలి. నిజానికి. ఇది నా సిద్ధాంతం కాదు - ప్రపంచ నైజం."

"అలా అయితే ఫాంటా చెప్పండి."

మా సంభాషణ మోహన్‌ని చికాకు పెట్టాయని. అతని కళ్ళే చెప్తున్నాయి.

"ఏరా.... ఏం మాట్లాడవు?". మోహన్ వంక తిరిగాను.

"దేన్ని గురించి?".... అడిగాడు మోహన్.... ఈలోగా బేరర్ ఫాంటా తేవటంతో సంభాషణ ఆగిపోయింది.

"హలో గిరీ!"

ప్రక్కకు చూశాను.... పిలుపు కొత్తది కాదు.

"ఓ.... నమస్తే! రా.... కూచో!.... ఇతను మధుమోహన్. లింగ్విస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఈమె అతని, శ్రీమతి.




చింతామణి." ఇద్దరినీ పరిచయం చేసి-
"దిస్ ఈస్ మిస్ నీలిమ. జె.ఎన్. యు లో సైకాలజీకి చేసింది."

"అంటే మీ కులమే నన్నమాట."

"కాదు.... ఉన్నమాట."

అందరమూ నవ్వేశాం.

"వస్తా గిరీ!.... కాస్త అనార్కలీలో

పనివుంది."

"అలాగే.... రేపు 'హిట్సారీ' మరిచి పోకు!"

"ఓ.... కే!.... వస్తానండీ!!"

వెళ్ళిపోయింది.

"ఇక మనమూ వెళదామా?" అడిగాను. ఇద్దరిలో ఎవరిని ఉద్దేశించి అడిగానో నాకే

"వెడదాండి...." - చింతామణి మాత్రం బదులు చెప్పింది.

నడుస్తున్నాము.

నేను చింతామణి గురించి ఆలోచించాను. తనూ, మధు మదరాసు యూనివర్సిటీలో పరిచితులు. ఉస్మానియాలోనే.

---

ఇది ఈ మేధావి భార్య సమస్యే కాదు. చాలామంది మేధావుల భార్యలకు సంబంధించిన సమస్య సమస్యకు పరిష్కారం ఇంత సులభంగా దొరకని యితరుల సంగతేమిటి? గిరి అనుకున్నట్టూ సైకాలజిస్టులు జవాబు చెబుతారా?

---

**వధువు కావలెను**

పెద్దగా చదువు చదివి, స్థిరపడి, బాగా ఆస్తి కలిగి నెలకు రు. 1500/- పైన ఆదాయంగల రెడ్డి యువకునకు 25, 26 సంవత్సరములలోపుగానున్న అందమైన, పట్టభద్రురాలైన రెడ్డి యువతి కావలెను. వివరములు ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.

బాక్సు నెం. 120,
C/o ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
విజయవాడ-10.

ఉచితం ఉచితం ఉచితం


**తెల్ల మచ్చలు**

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గల వారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతోనే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P. O. KATRI SARAI (GAYA)

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

[illegible] REGD.
[illegible]
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs.: SEENU & CO., MADRAS-21

అనుకోకుండా ఇద్దరికీ ఉద్యోగం రావటం వల్ల పరిచయం దగ్గర స్నేహంగా మారింది.

నా "సైకాలజీ" గురించి అతని "లింగ్విసిక్స్" గురించీ తప్ప మిగతా ఎన్నో విషయాల్ని చర్చించుకోవటం మా కిద్దరికీ ఆచారమైపోయింది.

నాకు "ఇలియట్" తెలియనట్టే అతనికి "ఆటో - ఆటిట్యూడ్" తెలిసేదికాదు. తెలిసినా నటిస్తాడో తెలియదు.

క్లాస్‌లో లెక్చర్సుతో బోర్ అనిపించి, "ప్రాక్టీస్ పెడదామనుకుంటున్నాను" అని మాటవరసకన్నాను. అంతే ఉదయంకల్లా ఇద్దరు పేషెంట్స్‌ని పరిచయం చేశాడు.

"మినీ కాంప్లెక్స్‌లో న్యాచురల్ ఆటిట్యూడ్" - సమస్యను చాలా తొందరగానే తేల్చెయ్యగలిగాను.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" చింతామణే ప్రశ్నించింది.

"రాజ్‌కపూర్ గురించి" - సీరియస్‌గా సమాధానమిచ్చాను.

'నర్గీస్ గురించి అనుకున్నాను సుమా!' తిరుగు సమాధానం!

నవ్వుకున్నారు మనసారా - మనస్సులోనే.

చింతామణి పల్లెటూరిది అనుకున్నాను. కానీ తెలివైంది. తెలివికన్నా ఆకర్షణ రెండుపాళ్ళెక్కువ ఆమెలో. భౌతికంగా చింతామణిని అంచనా వేసిన మగవాడు, త్వరగా అభిప్రాయం మార్చుకోలేడు.

నేను నడుస్తున్నా - నా ఆలోచనలు పరుగెడుతున్నాయి.

"ఐస్‌క్రీం తిందామా?" మధుని అడిగాను.

నిజానికి నాకూ్కడా - మధుని అడిగినట్టులేదు. అది మధుకూ్కడా స్ఫురించిందేమో - ఏమో.

"ఇప్పటికి చాలదా!" అర్ధనిమీలనంగా అడిగాడు.

"సారీ" మనస్సుకు చెప్పుకున్నాను.

చింతామణి నా ప్రక్కన మధుని ఆనుకుని నడుస్తున్నది. జీవితంలో "సారీ"ని ఏవగించుకోవటం మొదలుపెట్టి ఏడు సంవత్సరాల కాలం గడిచిపోయింది.

చింతామణి పరిచయంతో మళ్ళీ "సారీ"కి రూపం వచ్చింది.

"నడిచే వెళదామా ఇంటికి?"

చింతామణి ప్రశ్నతో మళ్ళీ మేల్కొన్నాను.

* * *

బొంబాయిలో 'అడ్వాన్స్‌డ్ సైకాలజీ' మీద ఒక సెమినార్ జరగటం, ఆ పనుల్లో రెండు నెలలు బిజీ ఐపోవటం జరిగాయి.

ఆరోజు శుక్రవారం

తీరిగ్గా కూచుని బాకీలో వున్న దినపత్రికలూ, ఉత్తరాలూ తిరగెయ్యసాగాను.

అన్నిటికంటే ఆకర్షణీయమైనవి మూడు ఉత్తరాలు-చింతామణివి. మూడు ఉత్తరాల్లోనూ సారాంశం ఒక్కటే—

"మిమ్మల్ని కలవాలని వచ్చాను.. కలవలేకపోయాను" ఆలోచిస్తూ కూచున్నా.

ఫోను పిలుపు.... ఉలిక్కిపడ్డాను.

"హల్లో....

"గిరి ఉన్నారా?"

"మాట్లాడుతున్నాను..చింతామణేనా?"

"హమ్మయ్య; ఏమిటిసార్ వ్యాపారంగానీ పెట్టటం లేదుగదా కొంపదీసి?" అడిగింది చింతామణి.

"అలాంటిది వుంటే మొదటి పార్ట్‌నర్ మీరే—" నోరు జారానేమో ననిపించింది నాకు.

"థ్యాంక్స్. మీతో మాట్లాడాలి. ఎప్పుడు? ఎక్కడ కలవాలో చెప్పండి!"

"మా ఇంటికే రండి. మీకు వీలు చిక్కినప్పుడు."

"నో....నో....వేరే ఏదయినా చోటైతే బావుండు."

"అంత రహస్యమా?" నా ప్రశ్న.

"ఎంతో కొంత"- సమాధానం రాలేదు.

"ఎమెరాల్డ్‌కి వస్తారా?"

"రమ్మనండి"- డిలైట్‌ఫుల్ టు ఫీల్.

"సరే. ఏడుగంటలకల్లా అక్కడ వుంటా."

"పత్రికతో రండి."

"ఓ....కే...."

*       *       *

నా కెదురుగా ఆమె కుదురుగా కూర్చుంది.

నీలంరంగు నైలెక్స్ చీర. తెల్లని బ్లౌజు మెడలో ఎర్రపూసల దండ. చేతికి ఒమేగా.

కళ్ళు కొంత లోతుగా కనిపిస్తున్నాయి.

జడ వొదులుగా అల్లుకుంది.

చింతామణిని చూస్తూ కూచున్నా — ఆ చూడటంలో ఆమెను చదవటం పూర్తి చేస్తున్నా.

"మీ భార్య లేచిపోతే ఏం చేస్తారు?" చింతామణి ఉన్నట్టుండి ప్రశ్న విసిరింది.

"మీకు పార్టీ ఇస్తాను" - నవ్వుతూ అన్నాను.

కాస్సేపు మౌనం.

"మీకు భార్యలేదు కాబట్టి అలా అనగలిగారు"

ఆమె ఆలోచన కొంత కొంత అర్థం కాసాగింది.

"నేను మధుని విడిచిపెట్టాలనుకుంటున్నాను."

ఆమె మధుని పేరుతో సంబోధించటం నాకు తెలిసినంతవరకూ ఇదే ప్రథమం.

కాస్సేపు శ్వాస బిగపట్టింది చింతామణి.

నేనేమీ అనలేదు....ఆలోచిస్తున్నా.

"సమర్థిస్తారా నన్ను?" తానే అడిగింది

"తేయాకు వెరైటీ తెలియందే టీ రంగు చెప్పడం కష్టం" సమాధానం ఇచ్చాను.

"మరి ఓపికగా వినండి" ఇంకాస్త స్థిరంగా కూర్చుంది.

నా దృష్టిని ఆమె వైపునించి మళ్ళించ లేదు.

"....పెళ్ళి చూపుల్లో ఆయన నన్నేమీ అడగలేదు. భౌతికంగా అంచనా కట్టి వెంటనే నచ్చిందన్నారు. కాలం మారింది కాబట్టి ప్రశ్నలు వేస్తారని ఊహించాను నిరాశే ఎదురైంది. క్రొత్తలో బాగా చూసేవారు - అన్నివిధాలా."

నేను అలాగే చూస్తూ- వింటున్నాను. "మానసికంగా ఎంత పరిణితి?!" - అని అనుకోకుండా వుండలేకపోయాను.

"— క్రమేపీ అర్థం అవుతూ వచ్చింది.. మనిషిలో కొంత సంకుచితత్వం ఉంది" - కాస్సేపాగింది.

"విజయదశమికి అనుకుంటాను స్వర్ణ అనే నా ఫ్రెండ్ రససమితి వారి లలిత సంగీత కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది- సరేనన్నాను. ఆయనని అడిగితే సారీ అన్నారు. అప్పుడు స్వర్ణ కన్నా ఎక్కువ నేను డిసప్పాయింట్ అయ్యాను"

ఈ లోపల హోటల్‌లో కరెంటు పోవటం, సర్వర్ క్యాండిల్స్ తెచ్చి పెట్టటం జరిగింది.

క్యాండిల్ వెలుగులో చింతామణి మరింత బావుంది

ఆమె నుదుటిమీద చెమట ముసురుకోసాగింది.

"నేషనల్ ఫేర్‌కి ఆ మధ్య రమేష్ వచ్చాడు.. రమేష్ నా చిన్ననాటి స్నేహితుడు - చనువుగా వుంటాడు.. అప్పటోనే హేమంత్‌కుమార్‌ని ఇమిటేట్ చేసేవాడు.. సతీసమేతంగా వచ్చి, కిద్వాయ్ గార్డెన్స్‌లో సరదాగా గడుపుదామని ఆదివారం మా యిద్దరినీ పిలిచాడు - నాసీ పర్సన్ - రిజెక్ట్ చేశారు. అప్పుడు రమేష్ కన్నా నేనే ఎక్కువ సిగ్గుపడ్డాను."

ఒమేగాలో ముళ్ళకన్నా ఆమె మాటలు క్రమబద్ధంగా దొర్లుతున్నాయి. గాలి కొరత మరీ ఎక్కువైంది. ఆమె నుదుటి మీద



**రిస్ట్ వాచ్**

ధర రు. 12/-లు మాత్రమే

17 జ్యూయల్స్ రిస్ట్‌వాచ్ తో చైన్ సిస్టమ్ మరియు సం. రాల గ్యారంటీ రు. 12/-లకే లభ్య మగును. పోస్టేజి ప్యాకింగ్ ఛార్జీలు రు. 7-50 అదనం

P. D. GUPTA Co (I. D)
P. o. KATRISARAI (GAYA)

ఉచితము! ఉచితము!

**తెల్ల మచ్చలు**

అన్నికాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును వారలో నే చర్మము మామూలు రంగు పొందును ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి వివరాలు

BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)

**నెరసిన జుట్టు**

రంగువల్ల కాదు. మా 'కేశరంజని' ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ నెరసిన జుట్టుకు మామూలు నల్లరంగు నిస్తుంది. పైగా అది మెదడుకు, కళ్ళకు మంచి టానిక్కు. ధర రు. 12/- సంతృప్తి శాశ్వత ఫలితానికి 3 పియల్స్ రు. 27/-

SHYAM AYURVED BHAVAN (S 5)
P.o Katri Sarai (Gaya)

**దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్తప్రయోగం, అంగము చిన్నదై అవపర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17


మరిన్ని స్వేదబిందువులు చోటు చేసుకున్నాయి.

ఆమె చెప్పటం సాగిస్తోంది.

"ఆగస్టు పదమూడున మీ నీలిమ (ఉలిక్కిపడ్డది మనస్సు) వచ్చింది 'లెమ్ కార్నర్ లో' లవ్ లైట్' ప్రోగ్రాం వుందంది. ఆరోజు ఆయన కూడా వున్నారు. "లవ్ లైట్ అంటే?" ఆసక్తిగా ప్రశ్నించారు కూడా. నాకు ఆశ్చర్యం వేసింది

"వెరీ సింపుల్! రెండేళ్ళకోమారు వై. యం.సి.ఏ వారు యూత్ ఫెస్టివల్స్ నడుపుతారు. కాన్ఫరెన్స్‌లాంటి మీటింగ్ నిర్వహించి నచ్చినవారిని ఏరుకుంటారు. మీ మిసెస్ లలిత సంగీతంలో ఎక్స్‌పర్ట్ కదా....భారతీయ శాస్త్రీయ సంగీతానికి ఎలెక్ట్ కావచ్చు....మీరూ రండి"-అంటూ ఎంతో ఆప్యాయంగా పిలిచింది నీలిమ.'

"తప్పకుండా!" అన్న ఆయన సమాధానానికి నా మనస్సు నవ్వుకుంది.

"ఆనాటి ఉదయం నేను తయారై ఆయన్ని నిద్రలేపాను

...."సారీ మణీ....వి సి. మారాడు....తెలుసుగా రికార్ ఎరియర్స్ ఉన్నాయి....నువ్ వెళ్ళు...." అన్నారు. చివరి మాటలు చివుక్కుమనిపించాయి నాకన్నా ఎక్కువ నా అభిమానం మధనపడ్డది

చింతామణిని రెప్ప వాల్చకుండా చూస్తున్నా.

ఇది ఒక్క చింతామణి సమస్యేకాదు. ఎందరో మేధావుల భార్యలకు సంబంధించిన సమస్య ఇది. సమస్య ఇక్కడ ఇంకాస్త పలచపడ్డది అంతే.

పరిష్కారం ఆలోచిస్తున్నాను.

"క్రిందటి నెలలో బావ దగ్గరినుంచి శుభలేఖ. ఓ ప్రత్యేకమైన వుత్తరమూ వచ్చాయి. బావ ఒక సెంటిమెంటల్‌ఫూల్ సాంగత్యం ఎక్కువని నన్ను పెళ్ళిచేసుకోనన్నాడు. బావ మీద అభిమానంకన్నా నాకు జాలి ఎక్కువ. ఆయనకి చెప్తే పెళ్ళికి తప్పకుండా వెళదామన్నారు — అనుమానంగానే వ్రాశాను. ఈసారి తప్పనిసరి అన్నారు. అడ్వాన్స్ అభినందనలతో. బావకి వెంటనే సమాధానం వ్రాశాను.. తీరా జరిగిందేమిటో తెలుసా?. ప్రయాణం రేపనగా- "మణీ! ఇదివరకు నీకోసారి చెప్పాను గుర్తుందా" జి. డి. ఆర్. స్కాలర్‌షిప్ గురించి - దాని ఇంటర్వ్యూ ఎల్లుండి ఢిల్లీలో ఏర్పాటు చేశారు. సడెన్‌గా. నువ్‌కూడా ఢిల్లీ చూడలేదుగదా అని రెండు టికెట్లు బుక్ చేశాను.. సారీ.. మీ బావకి గ్రీటింగ్ టెలిగ్రాం ఇవ్వు" అన్నారు కోపం ఆపుకోలేకపోయాను.... హుం!.... పెళ్ళికి - ఢిల్లీకీ రెంటికీ మధ్య ఇంప్లై నేకాలాన్ని పావనం చేశారు (సంబోధన మారింది.)

"ఏం?" అడిగా లనుకున్నాం

"కారణం తెలియదు "ఫ్లైట్ టికెట్లు క్యాన్సిల్ చేశాను" అన్నారు అంతే. ఎందుకని నాకు అడగా లనిపించలేదు ఈ సంఘటనవల్ల ఆయనపట నాకు అసహ్యం కలిగింది"

"మొన్న ఆదివారంనాడు "న్యూస్ వీక్"లో మీ ఫొటో. రీసెర్చి పేపర్ చూశాను భారతీయ వనితల సైకాలజీమీద మీ అభిప్రాయాలు చాలా బాగున్నాయి. ఆయన దగ్గరకి తీసికెళ్ళి చూపించాను. ఏమీ వ్యాఖ్యానం చెయ్యలేదు....ఉండబట్టలేక నేనే అన్నాను - "ఆయన నిజమైన మేధావి అని"....చేతిని నా ముఖమ్మీదికి విసిరారు ఆ చేతిలో రేజర్... నా బలహీనత!"

చింతామణి కళ్లు సజలమైనాయి. తుడుచుకుంటూ తల తిప్పుకుంది. క్రొవ్వొత్తి వెలుగులో చెంపమీది మచ్చ అస్పష్టంగా కనిపించింది.

లైట్లు వెలిగాయి.

ఆమె ముఖంనిండా చెమట .... కళ్ళనిండా నీళ్ళు

జేబురుమాలు తీసి ఇచ్చాను.

"ఇవేనా....ఇంకా ఏమన్నా ఉన్నాయా కారణాలు?

నా ప్రశ్న చాలా సహజంగా ధ్వనించింది.

"లేకేం?... ఓరియంటల్ కాలేజిలో చదువుతానంటే - తానే చెపుతానన్నారు. తెలుగు టెప్ రైటింగ్ నేర్చుకుంటానని అడిగితే, ఎక్కడయినా సెక్రెటరీగా చేరుతావా అని ఎగతాళి చేశారు. 'బాల మందిర్'లో ట్యూటర్‌గా చేరతానన్నాను స్వంత సంపాదనమీద అంత మోజా అన్నారు....ఇలాంటివి రోజుకొకటి నా జీవితంలో."

"విడిచి వెళ్ళిన తరువాత జీవితాంతం మీ విశ్వాసాన్ని నిలుపుకోగలరా? ఐ మీన్ మీ పనిని సమాజం విమర్శిస్తే తట్టుకోగలరా?" ప్రశ్నించాను, పరీక్షించాను.

"అవన్నీ ఆలోచించిన తరువాతే ఈ నిర్ణయాన్ని ప్రతిపాదించుకున్నాను" నిశ్చితంగా సమాధాన మిచ్చింది.

ఆల్ట్రా కంట్రోల్ సిస్టమ్‌లో, టెక్నికల్‌గా మేధావులు చెప్పినంత సులభంగా సమస్యలు. చిక్కులు విడివడవు. ప్రజ్ఞా

పాటవాళతోపాటు సమయస్ఫూర్తి వుండాలి.

ఈ రోజు సమస్యకు పరిష్కారం చూపించగలిగే అవకాశం ఉందికాబట్టి. "పాపం.. చింతామణి" అనవలసిన ప్రమాదం తప్పింది. ఆమె నావంక ఆతృతగా చూస్తోంది.

"మీ భర్తను వదిలిపోవటం మీకు ఆరోగ్యకరమే" లోతుకుపోయిన కళ్ళలో మిల మిల స్పష్టంగా కనిపించింది.

"—కాకపోతే పదతులు. చట్టం వున్నాయి కాబటి కొంతకాలం ఓపిక పట్టాలి. మీ దృష్టిలో ఎవరైనా ఎన్నుకున్న వారున్నారా?" - ప్రశ్నించాను.

"ఆ.... మీరే" చప్పున సమాధానం విసిరేసి ఆర్తిగా చూసింది నావంక.

అలా అంటుందని నేను ఊహించిందే.

* * *

మధుమోహన్‌కి రింగ్ చేశాను.

ఉభయ కుశలోపరి ఉడకేశాను.

తరువాత చెప్పాను-"నీభార్యను వివాహ మాడటానికి నిర్ణయించుకున్నాను."

"ఆ(....?....-" నాకు తెలుసు అతను తేరుకోవటానికి కొంత టైం అవసరం.

నా ఆలోచనల పై స్థిరత్వం మధుకి బాగా పరిచయం.

మధు నాకు సన్నిహితుడు. అతనితో అతని పెళ్ళాన్ని పెళ్ళాడుతానని చెప్పటం ఒక పారడాక్స్.

"రేపటి వరకూ ఆగగలవా?" అర్థింపుగా వుంది ప్రశ్న.

దేనికి అన్నదితెలియకపోయినా"సరే" నన్నాను.

మరుసటిరోజు వుదయం యూనివర్శిటీకి వెళ్ళాను. చింతామణి ఫోన్ చేసింది. సాయంత్రం ఇంట్లోనే వుండమని!

ఆ పగలంతా 'సబ్- కాన్షస్'లో గడిచింది

సాయంత్రం 5-30 కి....

వరండాలో పిటగోడమీద కూచున్నాను.

మర్ఫీలోకి జొరబడి టామ్‌జోన్స్ పాడుతున్నాడు.

ఎదురుగా చింతామణి

ఈరోజు....కొంత తేటపడ్డట్టు కనిపించింది.

"ఉదయంనించీ నాతో ఏమీ మాట్లాడ లేదు ఆయన!" చింతామణే ప్రారంభించింది. "నా పెళ్ళయింతర్వాత. ఆయన పలకరింపు లేకుండా వుండటం ఇదే మొదటి రోజు."

నవ్వాను.

సోక్రటీసు బారః పోరుపెటింది....

అయినా సోక్రటీసు మేధావి: అదే చెప్పా లనుకునే సరికి ఫోన్ మ్రోగింది లోపల గదిలో.... వెళ్ళి ఎత్తాను.

"హల్లో"

దాదావు 12 నిముషాలసేపు అవతలి మాటలు విన్నాను—

"వెరీమచ్.థ్యాంకుయ్యూ!" అంటూ పెట్టేశాను.

బయటకు రాగానే ఏమిటి సంగతి అన్నట్లు చూసింది చింతామణి.

"మన వివాహానికి అడ్వాన్సు శుభాకాంక్షలు."

"ఎవరిదగ్గరనించి"

"నీ పాత మొగుడి దగ్గరనుంచి!"

చింతామణి చిన్నగా నవ్వింది.

అదృష్టవంతురాలు చింతామణి.

ఆ రోజు రాత్రే పంకజానికి ఫోన్‌చేసి లీగల్ అలిగేషన్స్ గురించి. పెళ్ళి ఏర్పాట్ల గురించి చర్చించాను.

ఆ రాత్రంతా నిద్రలేదు.

ఉదయం 'టైమ్స్' చూస్తున్నా తటాలున ఆలోచన మెరిపింది. నీలిమకు ఫోన్ చేశాను.

చింతామణి గురించి వివరంగా చెప్పి. ముగింపులో— "చింతామణి వయస్సులో చిన్నది. నన్ను అర్థం చేసుకోగలది. తనని తను అర్థం చేసుకోగలది. నేను అవివాహితుణ్ణి. సమాజంలో పలుకుబడి వున్నవాణ్ణి.... కాబట్టి సమస్య సులభంగా పరిష్కారమైంది. ఇలాంటి అవకాశాలు లేని. విద్యావంతుల భార్యల గురించి ఫ్రీగా ఏమైనా సూచించగలవా ?., ?.. ?" అని అడిగాను.

అవతలి నుంచి వచ్చే సమాధానంకై క్యూరియస్‌గా ఉన్నాను. ★


# శుభవార్త



శరీరంలో ఏ భాగంలోనైనా, వ్యాధి పేరేదైనా, అర్థం కాకపోయినా

డా॥ ఎస్. ఎస్. రావు, M.B.H.,R.M.P. గారిని సంప్రదించవచ్చును.

గ్యాస్టిక్ ట్రబుల్స్, నరాల బలహీనత, పిల్లలు లేనివారికి మా ప్రత్యేక చికిత్స.

యోగ్యతా పత్రములు కలవు నాడి పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు

కడుపులో గాలి చేరుట, కడుపు నొప్పి, మూత్రవ్యాధులు, కీళ్ళవ్యాధులు, నీరుజబ్బులు, చర్మవ్యాధులు, సుఖవ్యాధులు, స్త్రీలకు కుసుమవ్యాధి మొదలైన వ్యాధులను కూడా వీరు చికిత్స చేయుదురు.

ఫిబ్రవరి నెల క్యాంపులు : 5వ తేదీ : కర్నూలు, న్యూ ఉడిపి హోటల్, పెద్దమార్కెట్ వద్ద; 6 వ తేదీ : గుంటకల్, శ్రీలాడ్జి; 7వ తేదీ : కడప, ద్వారకలాడ్జి; 8 వ తేదీ: తిరుపతి, భీమాస్అనెక్స్ లాడ్జి; 9, 10 తేదీలు : మద్రాస్,కోమల విలాస్, నెం. 5, ఫ్రాన్స్ జోసఫ్ స్ట్రీటు, (జి. టి.); 11వ తేదీ : నెల్లూరు, రాఘవ విహార్; 12వ తేది : గుంటూరు, ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్; 13, 14 తేదీలు : రాజమండ్రి, కాంతినివాస్,(మెయిన్ రోడ్డు): 15, 16 తేదీలలో : వైజాగ్, బృందావన్ లాడ్జి; 17వ తేది : విజయవాడ, మోడరన్ కేఫ్ లాడ్జి, (గాంధీనగర్); 18 వ తేదీ : ఖమ్మం, మయూర్ కేఫ్, (శేష్‌మహల్ లాడ్జి); 19వ తేదీ : వరంగల్, హోటల్ నటరాజ్, 20 వ తేదీ నుండి హెడ్డాఫీస్.

సంప్రదించు కాలం : ఉ॥ 7 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు.

పరీక్ష ఫీజు రు. 12/- చికిత్సకు అదనం.

## రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్

చింతలబస్తీ, 6–2–961, ఖైరతాబాద్,

హైదరాబాద్-500 004, (ప్రిమియర్ కేఫ్ సందులో)

SWASTIK